# జంటపద్దువిధానము

## ఖాతాల వర్గీకరణ - ఖాతాల సూత్రాలు

# Accounting-I

**Dr. K. Srinivasa Rao, Ph.D.**

**Lecturer in Commerce**

# జంటపద్దువిధానము

ప్రతీ వ్యవహారం లోను రెండు ప్రయోజనాంశాలుంటాయి, ఒకటి ప్రయోజనము పొందే అంశము, రెండవది ప్రయోజనము ఇచ్చే అంశము

అక్కౌంటింగ్ లో ప్రయోజనాన్ని పొందే అంశాన్ని డెబిట్ అని, ప్రయోజనాన్ని ఇచ్చే అంశాన్ని క్రెడిట్ అని వ్యవహరిస్తారు. ఇదే జంటపద్దు విధానము యొక్క ముఖ్య స్వభావము.

ఇది అక్కౌంటింగ్ లోని ద్వంద్వరూప భావన యొక్క ప్రధాన ఉద్దేశము.

# ఖాతాల వర్గీకరణ



# వ్యక్తిగత ఖాతాలు

వ్యక్తి గత ఖాతాలు సహజ వ్యక్తులకు, కృత్రిమ వ్యక్తులకు మరియు ప్రాతినిధ్య వ్యక్తులకు సంబందించినవి. వ్యాపార సంస్థ బయటి పై వ్యక్తులతో వ్యవహరించినప్పుడు వ్యక్తిగత ఖాతాలు తో వ్యవహారాలు వస్తాయి.

- సాధారణ వ్యక్తులు — రాము ఖాతా , మనోజ్ ఖాతా
- కృత్రిమ వ్యక్తులు — రాజు & కో ఖాతా, స్టేట్ బాంక్ ఖాతా
- ప్రాతినిధ్య వ్యక్తులు — చెల్లించవలసిన జీతాల ఖాతా

# వాస్తవిక ఖాతాలు

వీటినే ఆస్తుల ఖాతాలు అంటారు. కనిపించే మరియు కనిపించని ఆస్తులకు సంబంధించిన ఖాతాలన్నీ వాస్తవిక ఖాతాల లోనికి వస్తాయి.

ఉదా: భవనాల ఖాతా, ఫర్నీచరు ఖాతా,

# నామమాత్రపు ఖాతాలు

ఖర్చులకు, నష్టాలకు, ఆదాయాలకు, లాభాలకు సంబంధించిన ఖాతాలను నామమాత్రపు ఖాతాలంటారు.

ఉదా: జీతాలఖాతా, వేతనాల ఖాతా, తరుగుదల ఖాతా, కమీషన్ ఖాతా, రానిబాకీల ఖాతా

# ఖాతాల సూత్రాలు

| | |
|---|---|
| వ్యక్తిగత ఖాతాలు | ప్రయోజనము పొందే వ్యక్తి ఖాతాకు డెబిట్ చేయాలి |
| | ప్రయోజము ఇచ్చే వ్యక్తి ఖాతాకు క్రెడిట్ చేయాలి |

# ఖాతాల సూత్రాలు

| | |
|---|---|
| వాస్తవిక ఖాతాలు | సంస్థ లోనికి వచ్చే ఆస్తి ఖాతాను డెబిట్ చేయాలి |
| | సంస్థ నుండి బయటకు పోయే ఆస్తి ఖాతాను క్రెడిట్ చేయాలి |

# ఖాతాల సూత్రాలు

| | |
|---|---|
| నామమాత్రపు ఖాతాలు | వ్యయాలను, నష్టాలను డెబిట్ చేయాలి |
| | ఆదాయాలను, లాభాలను క్రెడిట్ చేయాలి |

# డెబిట్ క్రెడిట్ లను గుర్తించి నమోదు చేయుట

- వ్యవహారములో ఇమిడి ఉన్న రెండు ఖాతాలను గుర్తించాలి
- ఆయా ఖాతాలు వాస్తవిక, వ్యక్తిగత, నామమాత్రపు ఖాతాలను చెందినవో గమనించాలి.
- ఆయా ఖాతాలకు అనుగునం గా ఖాతా సూత్రాలను ఆపాదించి చిట్టా పద్దు రాయాలి

**Thank You**